# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.12-06-2018.**

## <u>ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బందితో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో ది.09.06.2018వ తేది అర్థరాత్రి 21.30 నుండి 23.30 వరకు విజయవాడ నగరంలోని 17 ముఖ్య కూడళ్ళనందు విజయవాడ ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలసి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాలైన 1) ఘాట్‌రోడ్ టోల్ గేట్, 2) గొల్లపూడి వైజంక్షన్, 3) వై.వి. రావు ఎస్టేట్, 4) వెటర్‌నరీ జంక్షన్, 5) పి.సి.ఆర్ జంక్షన్, 6) ఫుడ్ జంక్షన్, 7) బుడమేరు సెంటర్, 8) పడవల రేవు సెంటర్, 9) మధు ఛౌక్, మరియు 10) ఎన్.టి.ఆర్ సర్కిల్ వద్ద రాత్రి 21.30 నుండి 23.30 వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందిలో వాహనదారులపై స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో మద్యంసేవించి వాహనాలను నడుతున్నందున వాహనాలను ఆపిన 154-మోటారు సైకిళ్ళులను, 10-ఆటోలను, 08-కార్లను, 2-లారీలను మొత్తం-174 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. ఇందులో భాగంగా మద్యంసేవించి వాహనాలను నడుతున్నందున వాహనాలను సిజ్‌చేసి, వాహననాలను నడుపుతున్న వారిపైన మరియు వాహన యజమానిపై చట్టప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. అదేవిదంగా మద్యత్రాగి వాహనం నడిపిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుంది. 2018వ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను 2540 నమోదు చేసి మద్యం సేవించి వాహనాలను నడిపిన 103 మందికి కోర్డు జైలు శిక్ష విదించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిని వారి వద్దనుండి రూ.36,76,000 జరిమానా విదించడం జరిగింది. కావున మద్యంసేవించి వాహనాలను నడుపుతు సట్టుబడుట వలన వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుట వలన వారి జీవనోపాది కోల్పోయిన వారు అవుతారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వాహన దారులు మద్యం సేవించి వాహనాలను నడుపరాదు.

ఈ క్రమంలో మద్యంసేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన 174 మందికి ఈరోజు అనగా ది.12.06.2018వ తేది మధ్యహ్నం 2 గంటల నుండి 4 గంటల వరికు బందరు రోడ్డులోని వ్యాస్ కాంప్లెక్స్‌లో వారందరికి ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వెలగా జోషిగారు మరియు సైకాలజీ ప్రొపేసర్ శ్రీ శ్రీనివాసరావు గారు, ఎన్ఆర్ఐ ప్రొపేసర్ శ్రీ కేలేస్వర రావు గారు వారకి కౌన్సిలింగ్ ఇవ్వడం జరింది.

విజయవాడ సిటీలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించబడతాయని తెలిపారు. వాహన తనిఖీ సమయంలో, పోలీసులు వాహానాలు ఆపినప్పుడు, వాహనాలు ఆపకుండా, ఓవర్ స్పీడుతో డ్రైవ్ చేసి, అక్కడినుండి తపించుకొనే ప్రయత్నంలో ప్రమాదాలకి గురువుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకి కూడా హని జరుగుతుందని, ప్రజలు పోలీసు వారికి వాహన తనిఖీ సమయంలో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాద రావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ మురళీ కృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --